GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 15-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## నిజాయితీగా పనిచేసే అభ్యర్థులకు
# ఓటు వేసి గెలిపించండి

- 10 సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో ఉండి వేల కోట్లు దోచుకున్నారు...
- అక్రమ సొమ్ము,అధర్మం వైపు రాజగోపాల్ రెడ్డి ఉండడు,నా అనుచరులు కూడా అక్రమం వైపు ఉండరు...
- త్వరలో నియోజకవర్గంలో కంటి ఆసుపత్రి
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి

3లో



## ఉప్పల మల్లయ్య కుటుంబానికి
# అండగా ఉంటాం



5లో



# ఖమ్మం.. ఓటెత్తింది..

## ఖమ్మంలో 91.21 శాతం

- ప్రశాంతంగా ముగిసిన రెండో విడత పంచాయతీ ఎన్నికలు
- 'అశ్వారావుపేట'లో తోపులాట.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలను చెదరగొట్టిన పోలీసులు
- ముదిగొండలోనూ స్వల్ప ఉద్రిక్తత.. ఖమ్మం రూరల్‌లో క్షుద్రపూజల కలకలం
- ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ తాతా, మాజీ ఎమ్మెల్యే కందాల
- నేలకొండపల్లి మండలంలో పోలింగ్ రోజే మృతిచెందిన స్వతంత్ర అభ్యర్థి

2లో



# ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో ఎన్నికలు

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా**

మంచిర్యాల(క్రైమ్ మిర్రర్):: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్, వేమనపల్లి మండలం లో జరుగుతున్న గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి గ్రామపంచాయతీలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ తాళ్ళగురిజాల, నెన్నెల, గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటుతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరు పై పోలీసు కమిషనర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ , ఫలితాల వెల్లడి పూర్తయ్యే వరకు పూర్తి అప్రమత్తతతో ఉండాలని కమిషనర్ అధికారులకు పలు సూచన సలహాలను అందజేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉందని, ప్రజలు శాంతియుతంగా సహకరించాలని, గెలుపు, ఓటముల విషయంలో ఎవరూ ఉద్రిక్తతలకు లోనుకాకుండా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు భద్రతా చర్యలు కొనసాగుతాయని సీపీ తెలిపారు. సిపి వెంట మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్ నెన్నెల ఎస్ఐ ప్రసాద్, ఉన్నారు.



# ఖమ్మం.. ఓటెత్తింది..

ఖమ్మం,(క్రైమ్ మిర్రర్): రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో ఎక్కువగా, భద్రాద్రి జిల్లాలో తక్కువగా పోలింగ్ శాతం నమోదైంది. ముదిగొండ పోలింగ్ కేంద్రం వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఓటర్లను కొందరు అభ్యర్థులు ప్రలోభాలకు గురి చేస్తున్నారంటూ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు, ప్రత్యర్థి అభ్యర్థుల తరఫు నాయకుల మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పి పంపించారు. అశ్వారావుపేట మండలం నారాయణపురంలో ఒంటి గంట దాటిన తరువాత కొందరు ఓటర్లు క్యూలోకి వచ్చారు. ఎన్నికల అధికారులు వారిని అనుమతించలేదు. దీంతో కాంగ్రెస్ నాయకులు గేట్లను తోసుకొని లోపలికి దూసుకెళ్లారు. వారిని బీఆర్ఎస్ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఇరువర్గాలకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులు అప్రమత్తమై ఇరువర్గాలనూ అక్కడి నుంచి చెదరగొట్టారు. ఇక, ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడులో తన ప్రత్యర్థి అభ్యర్థి గెలవకుండా ఓ అభ్యర్థి క్షుద్రపూజలు చేశాడన్న ప్రచారం కలకలం రేపింది. నేలకొండపల్లి మండలం అనాసాగరం పంచాయతీలో స్వతంత్ర్య అభ్యర్థి దామాల నాగరాజు అనారోగ్యంతో ఆదివారం మరణించారు. ఖమ్మం జిల్లాలో రెండో విడత ఎన్నికలు జరిగిన ఆరు మండలాల్లో మొత్తం 2,48,239 మంది ఓటర్లు ఉండగా.. 2,26,417 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 91.21 శాతం పోలింగ్ నమోదైంది. ఈ విడతలో ఖమ్మం జిల్లాలోని ఆరు మండలాల్లో 183 పంచాయతీలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా.. 23 పంచాయతీలకు ఏకగ్రీవం కాగా.. మిగిలిన 160 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. అలాగే 306 వార్డు స్థానాలు కూడా ఏకగ్రీవం కావడంతో మిగిలిన 1,379 వార్డు స్థానాలకు ఎన్నికల అధికారులు పోలింగ్ నిర్వహించారు.

**భద్రాద్రి జిల్లాలో 82.65 శాతం..**

రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో భద్రాద్రి జిల్లాలో



82.65 శాతం పోలింగ్ నమోదైంది. అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, దమ్మపేట, చుంచుపల్లి, చంద్రుగొండ, ములకలపల్లి, పాల్వంచ మండలాల్లోని 156 పంచాయతీలు ఎన్నికలు జరగాల్సి ఉంది. పాల్వంచ మండలం పాండురంగాపురంలో ఎస్టీ జనాభా లేనప్పటికీ ఆ పంచాయతీని ఎస్టీకి రిజర్వు చేయడంతో అక్కడ నామినేషన్ దాఖలు కాలేదు. దీంతో అక్కడ ఎన్నికలు జరగలేదు. అలాగే, ములకలపల్లి మండలం చాపరాళ్లపల్లి పంచాయతీలోనూ ఎన్నికలు జరగలేదు. ఆ గ్రామం మైదాన ప్రాంతమైనప్పటికీ దానిని ఏజెన్సీలో చేర్చి ఎస్టీకి రిజర్వు చేశారని ఆరోపిస్తూ ఓ వ్యక్తి కోర్టుకు వెళ్లడంతో అక్కడ కూడా ఎన్నిక జరగలేదు. ఇక మిగిలిన 154 పంచాయతీల్లో 16 పంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవమయ్యాయి. ఇవిపోగా మిగిలిన 138 పంచాయతీలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి. ఈ ఏడు మండలాల్లో 1,96,395 మంది ఓటర్లు ఉండగా.. 1,62,325 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు స్వగ్రామమైన దమ్మపేట మండలం తాటిసుబ్బన్నగూడెం ఏకగ్రీవం కాగా.. అదే మండలంలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణల స్వగ్రామమైన గండుగులపల్లి మాత్రం ఏకగ్రీవం కాకపోవడం గమనార్హం.



# మంచిర్యాల జిల్లాలో ఏడు మండలాల్లో ఓటింగ్ శాతం 84.59

మంచిర్యాల(క్రైమ్ మిర్రర్):: మంచిర్యాల జిల్లాలోని ఏడు మండలాల్లో రెండవ విడత ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 84.59 శాతం ఓటింగ్ నమోదయిందని జిల్లా పంచాయతీ ఆఫీసరు మరియు అడిషనల్ డిస్ట్రిక్ ఎలక్షన్ అథారిటీ ఆఫీసర్ ఒక ప్రకటన విడుదల చేశారు. పోలింగు సరళిని ఎన్నికల దికారి కుమార్ దీపక్ పరిశీలించారు .ఈ ఏడు మండలాల్లో 1,37,382 మంది ఓటర్లు ఉండగా పురుషులు 58,179, మహిళలు 58,023 మంది మొత్తంగా 1 లక్షా 16 వేల 205 మంది ఓటింగ్ లో పాల్గొన్నారు. ఓటింగ్ శాతం పూర్తి వివరాల ప్రకారం బెల్లంపల్లి మండలంలో పురుషులు 9,975, మహిళలు 10,040 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మండలంలో 85.30 శాతం ఓటింగ్ శాతం నమోదయింది. ఇక భీమిని మండలంలో పురుషులు 5,305, మహిళలు 5,058 మంది, ఇతరులు ఒక్కరు ఓట్లు వేయగా మొత్తంగా 10,364 తొ ఇక్కడ 89.90 శాతం నమోదయింది. ఇక కన్నెపల్లి మండలంలో పురుషులు 6,613, మహిళలు 6,743, ఇతరులు ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోగా మొత్తంగా 13,367 ఓట్లతో 90.37 ఓట్ల శాతం నమోదయింది. కాసిపేట మండలంలో పురుషులు 9,593, మహిళలు 10,004, ఇతరులు ఒకరు ఓటు వేశారు. మొత్తంగా 19,998 ఓట్లతో 78.74 ఓట్ల శాతం నమోదయింది. నెన్నెల మండలంలో పురుషులు 8,632, మహిళలు 8,623 మొత్తం కలిపి 17,255 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు ఇక్కడ 89.08 ఓటింగ్ శాతం నమోదయింది. ఇక తాండూరు మండలంలో పురుషులు 10,878, మహిళలు 10,916 ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 21,794 మంది ఓటు వినియోగించుకోగా 78.52 శాతం ఓటు నమోదు అయింది. వేమనపల్లి మండలంలో పురుషులు 6,783, మహిళలు 6,639 మొత్తంగా 13,422 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో ఇక్కడ 89 ఓటు శాతం నమోదయింది. ఆదివారం జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికలు ఏడు మండలాల్లో ప్రశాంతంగా జరిగినప్పటికీ వేమనపల్లి మండలంలోని నీల్వాయి ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నట్లు సమాచారం అందింది. వివరాల ప్రకారం.. నీల్వాయి కౌంటింగ్ వద్ద మూడవ వార్డులో టిఆర్ఎస్ బలపరిచిన సుగుణ అనే అభ్యర్థి విజయం సాధించడంతో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు టపాసులను పేలుస్తూ సంబరాలను ప్రారంభించారు. అప్పటికే అక్కడ రెండు వార్డుల్లో కాంగ్రెస్ బలపరిచిన ఇద్దరు అభ్యర్థులు గెలిచినా కూడా ఎన్నికల నియమ నిబంధన ప్రకారం ఎలాంటి సంబరాలు చేసుకోకుండా మౌనంగా ఉన్న కూడా రెచ్చగొట్టే విధానంలో ఎన్నికల నియమ నిబంధన ఉల్లంఘించి బిఆర్ఎస్ వాళ్ళు ఎలా టపాసులు కాలుస్తారని బిఆర్ఎస్ శ్రేణులను ప్రశ్నిస్తు కాంగ్రెస్ శ్రేణులు అభ్యంతరాలను వ్యక్తం చేశారు. తాము రెండు వార్డుల్లో గెలిచామంటూ కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



# నిజాయితీగా పనిచేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండి



**చౌటుప్పల్.డిసెంబర్ 14. క్రైమ్ మిర్రర్:** ఈ వారం రోజులు డబ్బు, మద్యం ఇచ్చే అభ్యర్థుల కన్నా ఐదు సంవత్సరాల నిజాయితీగా పనిచేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గంలో మూడో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో ఎవ్వరూ బాధపడవద్దని అమ్మ పేరు మీద పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలందరూ బాగుండాలనే ఉద్దేశంతో కంటి ఆపరేషన్లు చేయించామని గుర్తు చేశారు. మరికొన్ని రోజుల్లో మునుగోడు నియోజకవర్గంలో ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి మద్దతుతో నూతన కంటి ఆసుపత్రిని కట్టిస్తామని తెలిపారు. ఈ వారం రోజులు డబ్బు, మద్యం ఇచ్చే అభ్యర్థుల కన్నా ఐదు సంవత్సరాలు నిజాయితీగా పని చేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండని కోరారు..10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి వేల కోట్లు దోచుకున్నారని,బిఆర్ఎస్ స్థానిక నాయకులు ఉన్న చోట వారి డబ్బులు తీసుకొని కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలన్నారు. భూకబ్జాలకు పాల్పడే బీఆర్ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ధర్మం వైపు ఉన్నారని ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు ఉంటుందని కావున అన్ని గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో వారిని గెలిపించాలని కోరారు. నిజాయితీగా ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని అక్రమ సొమ్ము, అధర్మం వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వుండదని,అతని అనుచరులు కూడా అక్రమం వైపు నిలబడరని అన్నారు.ప్రచారం చేయడానికి తమ గ్రామాలకు వచ్చిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి ఆయా గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ,మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ మెంబర్ అభ్యర్థులు ప్రజలు పాల్గొన్నారు.

## ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**తాటిపాముల నవీన్ వనిత**



**రామన్నపేట క్రైమ్ మిర్రర్:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో జరిగిన ఎన్నికల్లో రెండవ వార్డు కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి తాటిపాముల వనిత నవీన్ వార్డ్ మెంబర్ గా గెలవడం జరిగింది ఈ సందర్భంగా వార్డు సభ్యురాలు వనిత మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపింది నాపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు అందుబాటు లో ఉంటానని తెలిపారు.

## వార్డ్ మెంబర్లుగా గెలిచిన స్నేహితులకు సన్మాన కార్యక్రమం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో 2001 -02 బ్యాచ్కు సంబంధించిన అరూరి సునీత రవి, చిర్రగోని శ్రీశైలం, చింతకింది వెంకటేశం, లోడే చిరంజీవి నలుగురు వార్డ్ మెంబర్లుగా గెలిచిన సందర్భంగా వారి మిత్రులు శాలువా కప్పినలుగురు వార్డ్ మెంబర్లుగా గెలిచిన సందర్భంగా వారి మిత్రులు సన్మానించడం జరిగింది. ఒకటే బ్యాచ్ సంబంధించిన నలుగురు గెలవడం సంతోషకరం. మేజర్ గ్రామపంచాయతీ లో నలుగురు వార్డ్ మెంబర్లు అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని వారి మిత్రులు కోరారు. ఈ కార్యక్రమంలో పబ్బు చంద్రశేఖర్, ఏనుగు ఇంద్రసేనారెడ్డి, మల్లం మహేష్,కోమటి హరి, శ్రవణ్, పబ్బుగిరి, లింగారెడ్డి, జక్క సుధాకర్ రెడ్డి, కర్నాటి మాధవరెడ్డి, ఆవుల నాగరాజు, కంచుకోమ్ముల స్వామి, గడ్డం నర్సిరెడ్డి, ఆకుల నగేష్, నాతి గణేష్, వరికుప్పల గణేష్, రాజశేఖర్, అంతటి వెంకటేష్, చెరుకు లింగస్వామి.

## సర్పంచ్ సంతోష్ యాదవ్ ఆర్థిక సహాయం.



**మర్రిగూడక్రైమ్ మిర్రర్):**-మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన, మాజీ ఉప సర్పంచ్ గార్లపాటి యాదయ్య, తండ్రి ముత్తయ్య అనారోగ్యంతో ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న నూతన గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దహన సంస్కారాల కొరకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ముత్తయ్య మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సానుభూతి వ్యక్తపరిచిన ఆయన కుటుంబ సభ్యులకు, మనోధైర్యం కలిగించాలని ఆయన భగవంతుని కోరుకున్నారు.. ఎన్నో ప్రజా సేవలు అందిస్తున్న సంతోష్ యాదవ్ కు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## నేలపట్ల గ్రామ అభివృద్ధికై తడక పారిజాతను గెలిపించండి

**ఎండి పాషా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా**

**చౌటుప్పల్.డిసెంబర్ 14.క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం,నేలపట్ల గ్రామంలో తడక పారిజాత గెలుపుకై సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో ఎండి పాషా మాట్లాడుతూ... గ్రామాల్లో కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులుగా ఉన్న చోట నిజాయితీగా నిస్వార్ధంగా అభివృద్ధి పనులను చేసి గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత కమ్యూనిస్టులకు దక్కిందని అన్నారు. నేలపట్ల గ్రామంలో మాజీ ఎంపీటీసీగా తడక పారిజాత 50 లక్షల నిధులను తెచ్చి అభివృద్ధి చేయడంలో మండలంలోని ముందుందని అన్నారు. కావున నేలపట్ల సర్పంచ్ అభ్యర్థిగా తడక పారిజాతని అధిక మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపీటీసీ బత్తుల శంకర్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, నాయకులు బండారు నరసింహ, సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ ,తడక మోహన్, ఎండి ఖాయం, ఆకుల ధర్మయ్య, గుణముని ఐలయ్య ,తొర్పూరి మల్లేశా ,బత్తుల వేణు, బుట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ స్థానంలో నిలిచిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి

**మూడు ప్రధాన పార్టీ లు బరిలో ఉన్న రెండో స్థానంలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి నిలవడం గమనార్హం**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం నేరడ గ్రామం కి చెందిన వీరమల్ల అరుణ్ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మొదటి విడత ఎన్నికల్లో పోటీ చేయడం జరిగింది ప్రధాన పార్టీలు పోటీ ఉన్న కూడా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి అరుణ్ గెలుపుకై యువత పనిచేయడం గ్రామంలో పలు సేవా కార్యక్రమాలలో ముందంజలో ఉండడం, గెలుపు దిశగా రెండో స్థానంలో నిలవడం విశేషంగా చెప్పుకోవచ్చు పలు రాజకీయ నాయకులు కూడా అరుణ్ ని అభినందించడం జరిగింది 835 ఓట్లతో రెండవ స్థానంలో నిలిచిన అరుణ్ ని గ్రామ ప్రజలు అభినందించారు అలాగే అరుణ్ మాట్లాడుతూ నాకు ఓటు వేసి నా ప్రయత్నంలో భాగమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని తెలిపారు





# నూతన సర్పంచ్ కి సన్మానం

**చర్లపల్లి సర్పంచును సన్మానిస్తున్న వనపర్తి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్వనాథ వెంకటరమణ.**

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** కొత్తకోట మండల పరిధిలోని చర్లపల్లి గ్రామ సర్పంచ్ ఫలితం సాయంత్రం ఐదు గంటలకు వెలువడింది. వార్డుల కౌం టింగ్ అనంతరం సర్పంచ్ అభ్యర్థి కౌంటింగ్‌ను మొదలు పెట్టారు. సమీప అభ్యర్థిపై 637 ఓట్లతో విజయం సాధించింది. దీంతో గ్రామస్తులు సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సూది రెడ్డి శోభారాణితో పాటు ఆమె భర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శేఖర్ రెడ్డిని పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణ మాట్లాడుతూ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసినందుకే మరోసారి పట్టం కట్టారని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చొరవతో గ్రామాన్ని మరింత అభివృద్ధికి ముందుకు తీసుకు వెళ్తారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మిత్ర పక్షాల అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి గెలుపు ఖాయం: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం :** సంస్థాన్ నారాయణపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే వారికే సర్పంచ్ గా అవకాశం కల్పించాలని సి పి ఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం గ్రామం లో ని 12 వ వార్డులో ప్రచారం నిర్వహించి మిత్రపక్షల అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసేవారిని గుర్తించి ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బి కే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ బద్దుల మురళీ కృష్ణ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దుల మురళీ ధర్ యాదవ్, ఉప్పల శ్రీనివాస్, మారగోని శంకర్ గౌడ్ మహిళలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# నమూనా పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు.**



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 14:**పోటీ పరీక్షలకు ముందు అవకాశం ఉన్న మేరకు నమూనా పరీక్షలలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు అనుభవంతో పాటు పరీక్ష భయం పోయే అవకాశాలు ఉంటాయని కేఎల్ యు యూనివర్సిటీ రీజినల్ మేనేజర్ కే వెంకటేశ్వరరావు, లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబులు అన్నారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో కే ఎల్ యు యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ నీట్ మోడల్ పరీక్షలను నిర్వహించారు. ముందుగా మోడల్ పరీక్ష పత్రాలను వెంకటేశ్వరరావు మాగంటి రమేష్ బాబులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీ పరీక్ష సమయంలో విద్యార్థులకు వ్యతిరేయే అనేక రకాల భయాలను అనుమానాలను ఈ నమూనా పరీక్షల ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు. వీరేనా మేరకు నమూనా పరీక్షల పాల్గొనడం ద్వార నిర్దిష్ట సమయంలో పరీక్షలు పూర్తి చేయటం అంతేకాకుండా ఒత్తిడిని జయించటం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం కే ఎల్ యు యూనివర్సిటీ ఆధ్వర్యంలో మెయిన్స్ నీట్ మోడల్ పరీక్షలు లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆవరణలో నిర్వహించడం ఆనవైతిగా వస్తుందని తెలిపారు. ఈ నమూనా పరీక్షల్లో పాల్గొన్న ఎంతోమంది విద్యార్థులు మెయిన్స్ నీటిలో అర్హత సాధించారని గుర్తు చేశారు. వచ్చే నెలలో జరగనున్న మెయిన్స్ పోటీ పరీక్షలకు విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. కేఎల్ యు విజయవాడ హైదరాబాద్ యూనివర్సిటీకి సంబంధించిన నమూనా పరీక్షలు ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు ఈ కార్యక్రమంలో కె ఎల్ యు యూనివర్సిటీ మేనేజర్ గోపాల సాయి కృష్ణ విద్యాసంస్థల అధ్యాపకులు బషీర్ తో పాటు అధ్యాపకుల బృందం సిబ్బంది పాల్గొన్నారు

# సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ దంపతులకు సన్మానం



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని కమ్మగూడెం చర్చ్ లో నూతనంగా మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికయిన పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులను చర్చ్ ఫాదర్ గ్రామస్తులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు..ఎన్నికయిన వెంటనే చర్చ్ కు రావడం అభినందనీయం అని అన్నారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. గ్రామస్థులు, చర్చ్ పెద్దలు పాల్గొన్నారు..

# మునుగోడు సర్పంచ్ దంపతులకు సన్మానం

**అభినందించిన పూలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ వెదిరే మేఘారెడ్డి**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికయిన పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులను కొంపల్లి వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ వెదిరే మేఘారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. అత్యధిక మెజారిటీతో గెలవడం అభినందనీయం అన్నారు.పాల్వాయి చెన్నారెడ్డి,గ్రామస్థులు పాల్గొన్నారు.



# 200 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణి

**ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలి**

**అంతర్జాతీయ మోటివేషనల్ స్పీకర్ శ్యామ్ గుంటి సూచన**



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్):** పేదల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందించడమే చైతన్య రూరల్ డెవలప్మెంట్ సోషల్ సర్వీస్ సొసైటీ లక్ష్యమని అంతర్జాతీయ మోటివేషనల్ స్పీకర్ శ్యామ్ గుంటి అన్నారు.గత నెల 28 వ తేదీన రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఎర్రబోడ గ్రామంలో చైతన్య రూరల్ డెవలప్మెంట్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పలురకాల వైద్య పరీక్షల తో పాటు కంటి పరీక్షలు చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ప్రారంభించారు.గత నెలలు కంటి పరీక్షలు చేయించుకున్న 200 మందికి వారికి ఆదివారం 14 వ తేదీన ఉచిత కంటి అద్దాలను శ్యామ్ గుంటి,ముఖ్య ఆహ్వానితులుగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం శ్యామ్ గుంటి మాట్లాడుతూ. ప్రజలు తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్త పడాలన్నారు. ఉచితంగా కంటి అద్దాలు అందుకున్న వారు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గుంటిశ్యామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రగడంపల్లి శ్రవణ్, భరత్ రెడ్డి, మహేందర్,ఆ సంస్థ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.




## అత్తాపూర్ డివిజన్‌లో సులేమాన్‌నగర్ ప్రాంతాలను కలవద్దు

**గండిపేట(క్రైం మిర్రర్):** అత్తాపూర్ డివిజన్‌లో సులేమాన్‌నగర్‌లోని పలు ప్రాంతాలను కలపడం ద్వారా అనేక సమస్యలు ఎదురవుతాయని డివిజన్ బీజేపీ అధ్యక్షులు సులిగి వెంకటేష్ అన్నారు. అత్తాపూర్ డివిజన్ డీలిమిటేషన్ సందర్భంగా సులేమాన్‌నగర్ డివిజన్‌లోని మిలారం ట్యాంక్‌సెట్విన్ కాలనీ కలపడంతో ఇది ఏఐఎంఐఎం రాజకీయ కుట్రతో అత్తాపూర్ డివిజన్‌ను కైవసం చేసుకోవడం కుట్ర పన్నారని తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఆఫీస్‌లో ప్రాంతంలో కల్పవద్దని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, కార్యదర్శి విజయస్వామి, సీనియర్ నాయకులు శశికాంత్‌శర్మ, బంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒక వర్గానికే కొమ్ముకాసేలా డీలిమిటేషన్ చేయడం సరికాదు

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షులు సూరెడ్డి విన య్‌రెడ్డి**

**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డీలిమిటేషన్ పేరుతో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను రెండు విభాగాలుగా విభజించడం ఒక వర్గానికి కొమ్ముకాసేలా ఏర్పాటు చేశారని బీజేపీ డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి విన య్‌రెడ్డి అన్నారు. రెండు భాగాలుగా విభజించడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ మేరకు ఆదివారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని బండ్లగూడ ప్రాంతాలను డివిజన్‌లో చేర్చారన్నారు. ఈ మొత్తం విభజన ప్రక్రియ ఏఐఎంఐఎం పార్టీకిఅనుకూలంగా జరిగినట్లు స్పష్టం అవుతుందన్నారు. డివిజన్‌లో దాదాపు 40 వేల మంది ప్రజలు ఉన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెంటనే ఎంఐఎం పార్టీకి అనుకూలంగా అధికారంలోకి వెరు వచ్చానా తమ పూర్తి మద్దతు ఈ ఎంఐఎం పార్టీ ఉందన్నారు. కానీ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఎంఐఎం పార్టీని పూర్తిగా భూస్థాపితం చేస్తుందన్నారు. రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ప్రజలు తమ పూర్తి మద్దతు బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి, ఓబీసీ మోర్చా అడికే రాజు, ఓబీసీ మోర్చా బొమ్మ రాజు నర్సింహ్మ, బల్ల శ్రీనివాస్‌యాదవ్, అడికే మహేందర్, జి.శ్రావణ్‌కుమార్, వై.ప్రభాకర్, గూడూరి అంజి, సాయితేజ, వేణు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటాం

**మల్లయ్య కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం - భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగం: కేటీఆర్ హామీ**

**ఓటమి భయంతోనే కాంగ్రెస్ దాడులు - మేము తిరగబడితే తట్టుకోలేరు: కేటీఆర్ హెచ్చరిక**

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్,):** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ వారిచే దారుణ హత్యకు గురైన బీఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం పరామర్శించారు. మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని కేటీఆర్ అందజేశారు. పార్టీ ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేవలం సర్పంచ్, పంచాయతీ ఎన్నికలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతగా భయపడుతోందని ఎద్దేవా చేశారు. రెండేళ్లలో అద్భుతాలు చేశామని, రుణమాఫీ, ఇళ్లు, రేషన్ కార్డులు ఇచ్చామని కాంగ్రెస్ చెబుతున్న మాటలు నిజమే అయితే, ఎన్నికలంటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఇచ్చిన 420 హామీలు అమలు చేసి ఉంటే ప్రజలే బ్రహ్మరథం పట్టేవారని, కానీ వైఫల్యాల భయంతోనే కాంగ్రెస్ నేతలు దాడులకు, దౌర్జన్యాలకు తెగబడుతున్నారని మండిపడ్డారు.

### మేము తిరగబడితే రాష్ట్రం ఆగమైతది

"పదేళ్లు మేము అధికారంలో ఉన్నాం.. ఏనాడూ మీలాగా ఆలోచించలేదు. మేము కూడా మీలాగే ఆలోచించి ఉంటే ఈరోజు కాంగ్రెస్ కార్యకర్తలకు ఈ పరిస్థితి ఉండేదా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవని, కాంగ్రెస్ నేతలు ఇప్పటికైనా దిక్కుమాలిన రాజకీయాలు మాని, ప్రజలకు మంచి చేయడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు కొనసాగితే, తాము కూడా తిరగబడక తప్పదని, అదే జరిగితే రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పి, పరిస్థితి చేయి దాటిపోతుందని హెచ్చరించారు. తెలంగాణలో ఇలాంటి హింసాత్మక సంస్కృతి గతంలో లేదని, ఇది మంచి పద్ధతి కాదని విజ్ఞప్తి చేశారు. మల్లయ్య కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం మల్లయ్య చనిపోయిన వెంటనే రావాలనుకున్నా, ఉద్రిక్తతలు



పెరగకూడదనే ఉద్దేశంతోనే ఆగానని కేటీఆర్ తెలిపారు. మల్లయ్య కుటుంబానికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, తప్పకుండా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, రాగానే ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించే బాధ్యత తనదేనని కేటీఆర్ మాటిచ్చారు.

### బీఆర్ఎస్ శ్రేణులకు అభినందనలు

కాంగ్రెస్ పార్టీ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నా, మొక్కవోని ధైర్యంతో పోరాడి పంచాయతీ ఎన్నికల్లో సుమారు 50 శాతం సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలను కైవసం చేసుకున్న గులాబీ సైనికులకు కేటీఆర్ శిరస్సు వంచి పాదాభివందనం చేశారు. ప్రజలంతా కేసీఆర్ గారి పాలన కోసం, ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు మల్లయ్య యాదవ్, బూడిద బిక్షమయ్య, నేతలు భూపాల్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, నరసింహ రెడ్డి, గుజ్జ యుగంధర్ రావు, దయాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మొన్న మల్లయ్య యాదవ్ టిఆర్ఎస్ సర్పంచులు గాడుదుల లింగరాజు, సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి, మహేశ్వరం మల్లికార్జున్, జటంగి సరిత కృష్ణ, గుగులోతు కోటేష్, మండల నాయకులు గాజుల తిరుమలరావు, చూడి లింగారెడ్డి, రేసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బుల్కాపూర్ నాలా పరిరక్షణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి

**మణికొండ బీఆర్ఎస్ నాయకులు**

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గతంలో పలుమార్లు బుల్కాపూర్ నాలా పరిరక్షణ కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించడం లేదని ఆరోపించారు., ప్రస్తుతం పుపాలగూడ అపర్ణ జీనోన్ బహుళ అంతస్తుల సముదాయం పక్కగా బాక్స్ డ్రైయిన్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఆదివారం అపర్ణ జీనాన్ వద్ద నుంచి సాన్ ఐవా, సుఖిల్ ఉబ్బంటు, వ్యూ రెసిడెన్సి తదితర బహుళ అంతస్తుల క్టదాల వద్ద మొదలు పెటి బీరప్ప దేవాలయం వరకు బుల్కాపూర్ నాలాని పరిశీలించారు. పుప్పాలగూడ సర్వే నెంబర్ 363, 364, 365లో దాదాపు 17 గుంటల బఫర్ జోన్ స్థలాన్ని స్వాధీన పరుచుకోవలసి ఉండగా సర్వే నెంబర్ 362 పులిచెర్ల గడ్డ బఫర్ జోన్‌కి అనుకూలంగా మూడు ఎకరాల ప్రభుత్వ భూమిలో త్రవ్వకాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ భూమిని ప్రజా అవసరాలకు ఉపయోగించవలసి ఉండగా బిల్డరు కనుకూలంగా ప్రభుత్వ భూమిని వినియోగించడం సరైన చర్య కాదన్నారు. ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల ప్రకారం మూడు కోట్ల రూపాయల విలువ చేసే రెండు గుంటల ప్రభుత్వ భూమి పుప్పాలగూడ సర్వే నెంబర్ 315లో ఎక్కడ ఉందో నిర్ధారించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అపర్న జినాన్ దగ్గర్నుంచి మణికొండ మర్రిచెట్టు వరకు బఫర్ జోన్ స్థలాన్ని నిర్ధారిస్తూ బుల్కాపూర్ నాలాను పపరిరక్షించవలసిన అవసరం ఉందన్నారు. పర్యావరణంలో మార్పుల కారణంగా వర్షాకాలంలో కుండపోత వర్షాలు కురుస్తున్న కారణంగా పాత






మణికొండ పురపాలక సంఘం పరిధిలోని లోతట్టు ప్రాంతాలు వరద ముంపుకు గుఇరకాకుండా బుల్కాపూర్ నాలాను పరిరక్షించడం అత్యంత అవసరమన్నారు. అందుకు సంబంధిత అధికారులు సత్వరమే తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, నాయకులు గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, బండమీది మల్లేష్, షేక్ మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, యాలాల కిరణ్, రమణమూర్తి, శ్రీధర్, దేవిప్రియ, బిందు తదితరులున్నారు.



## జనాభా ప్రకారం మణికొండ సర్కిల్‌లో డివిజన్‌లను ఏర్పాటు చేయాలి

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ డివిజన్ 127, నెక్నాంపూర్ డివిజన్ 128 ఏర్పాటు చేయడం వల్ల మణికొండలోని పాత మున్సిపాలిటీలోని సుమారుగా 90 వేల జనాభా ఉందని దీనికి గాను మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్‌కు సంబంధించిన ఆరు డివిజన్లు ఏర్పాటు అయ్యే ఓటర్లు ఉన్నారన్నారు. కానీ రెండు డివిజన్లు మాత్రమే ఇచ్చారన్నారు. కొన్ని ఏరియాల్లో సుమారుగా 20 వేల జనాభా ఉన్నా ఏరియాలో కూడా ఒక డివిజన్ చేయం జరిగిందన్నారు. ఇది దృష్టిలో ఉంచుకోని మణికొండలో కూడా ఆరు డివిజన్లు ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం 300 డివిజన్లు ఏర్పాటు చేసిన సందర్భంగా అందరికీ సమ న్యాయం చేస్తూ అన్ని డివిజన్‌లలో సమానంగా ఓటర్లు ఉండే విధంగా డివిజన్లు విభజిస్తే బాగుటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.అంజన్‌కుమార్‌గౌడ్, మణికొండ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి, అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామి, వందన నాగేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు జె.సిద్ధప్ప, మాజీ అధ్యక్షులు చిలుకూరి బీరప్ప, ప్రధాన కార్యదర్శి జి.వినోద్, ప్రధాన కార్యదర్శి కంకణాల శివరాంరెడ్డి, కోశాధికారి వై.యాదయ్య, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రావంతి, మధురేఖ, ఆనందరావు, శంకర్‌సింగ్, పక్కనాట సత్యనారాయణ, హంసరాజు, రాజేష్, భీమ్‌రెడ్డి, రమేష్, శంకర్‌సింగ్, బి.శివకుమార్, ఎం.గణేష్, బద్రి, బి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల విజయలక్ష్మి గెలుపుకై ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

- రాజగోపాల్ రెడ్డి సారధ్యంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి కృషి.!
- ఉప్పల విజయలక్ష్మిని గెలిపిస్తేనే గ్రామ అభివృద్ధి - రాపర్తి సురేష్ గౌడ్

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి -లింగస్వామి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని, 4, 5వ వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు, ప్రజా సేవకుడు నిత్యం ప్రజా శ్రేయస్సు కోరే నాయకునికి గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అభివృద్ధికై ఎన్నో సేవ చేసి నేడు సర్పంచి అభ్యర్థిగా మన ముందుకు వచ్చిన ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజల పైన ఉంది అని అన్నారు. మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు



## ప్రజా అభిప్రాయాలను సేకరించకుండా డివిజన్‌లను మార్చడం సరికాదు

- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్

**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఆదివారం బాబుల్‌రెడ్డినగర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ సర్కిల్‌లో వివిధ డివిజన్‌ల పునర్విభజన సక్రమంగా జరగలేదన్నారు. మేజర్ గ్రామ పంచాయతీలుగా ఉన్న ముఖ్య గ్రామాలను విభజించి ఒక్కొక్క గ్రామాన్ని రెండు డివిజన్ పరిధిలలో కలపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మైలార్‌దేవ్‌పల్లి (ఉడ్డెంగడ్డ) గ్రామాన్ని కాటేదాన్ డివిజన్‌లో సగం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో సగం ఉంచడం, అలాగే గగన్‌పహాడ్ గ్రామాన్ని కూడా సగం రాజేంద్రనగర్‌లో సగం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో కలపడం సరైన పద్ధతిలో విభజన చేయలేదన్నారు. చాలా వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం పార్టీకి అనుకూలించే లాగ విభజించడం జరిగిందన్నారు. ఇప్పటికి అయిన ప్రజల అభిప్రాయాలు తెలుసుకోని ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి కోరికర మేరకు నడుచుకోవాలని ప్రజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాటేదాన్ డివిజన్‌గా నామకరణం చేసిన ప్రాంతం అంతా పెద్ద గ్రామ అయిన మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌గా పేరు పెట్టిన ప్రాంతాన్ని పెద్ద గ్రామమైన లక్ష్మిగూడ , లేదా గగన్‌పహాడ్‌గా మార్చాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పార్టీ వారికే సానుకూలంగా చేస్తూ ఉండకుండా ప్రజలకు కలిగే ఇబ్బందుల దష్ట్యా మానవీయఖోణంలో ఆలోచించి స్థానిక ఎమ్మెల్యే 2015లో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏ డివిజన్ కూడా మార్చకుండా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీసీ ఉంటే అప్పుడున్న ప్రభుత్వం మీ నియోజకవర్గంలో



రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో ప్రేమ్‌దాస్‌గౌడను ఓడించాలంటే అందులో గగన్‌పహాడ్, భవానీ కాలనీ, ప్రేమావతిపేటని కలిపి బీసీ కాస్తా జనరల్ చేసి బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. అత్తాపూర్‌లో కడూఆ జనరల్ ఉంటే అక్కడ బీసీ చేసి అక్కడి ప్రజలకు కూడా అన్యాయం జరిగిందన్నారు. అప్పుడు వ్యతిరేకించకుండా ఊరుకుండిపోయారు. ఇప్పుడు కూడా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ని కాటేదాన్‌గా పేరు మార్చడంపై మీరు నోరు విప్పకుంటే మైలార్‌దేవ్‌పల్లి అనే పేరు కనుమరుగై మరుగున పడిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా కాటేదాన్ డివిజన్ పేరు తొలగించి ఒక డివిజన్ పేరు మైలార్‌దేవ్‌పల్లి, ఇంకొక డివిజన్ పేరు లక్ష్మిగూడగా పేరు మార్చి ప్రజలకు అందుబాటులో ఉండే నిర్ణయాలు తీసుకోని ప్రజలకు మేలు కలిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అక్కెం రఘుయాదవ్, రాజేష్‌యాదవ్, లక్ష్మిరాజ్, ఎడ్లకాడి సూర్యం, సరికొండ దుర్గేష్, సరితామహేష్, ఎం.చిరంజీవి, గోల్కొండ వెంకటరమణ, మల్లేష్, రవీందర్‌యాదవ్, లేవి రాజ్, ఎడ్లకాడి చంద్రశేఖర్, కవ్వగూడెం గౌతమ్, బండమది సాయికష్ణ, సునీల్, గంజి రాజు, ఈశ్వర్, శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజ్, ఎగ్గె మహేష్‌యాదవ్, వెంకటేష్ నేత, లక్ష్మణ్, సర్వర్, శశిధర్, లక్ష్మయ్య, అవినాష్, నీలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐసీఏఆర్-భారతీయ వరి పరిశోధనా సంస్థ 11వ ఫౌండేషన్ డే వేడుకలు





**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్‌లోని ఐసీఏఆర్-భారతీయ వరి పరిశోధన సంస్థలో ఆదివారం 11వ ఫౌండేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం డాక్టర్ ఎస్.వి.ఎస్.శాస్త్రీ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూఢిల్లీకి చెందిన ఉప మహానిర్దేశకులు(క్రాప్ట్ సైన్సెస్) డాక్టర్ డి.కె.యాదవ్ ఆన్‌లైన్ ద్వారా హాజరై ప్రసంగించారు. దేశ ఆహార భద్రతలో వరి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ రంగంలో ఐఐఆర్ఆర్ అందిస్తున్న పరిశోధనా సేవలు ప్రశంసనీయమన్నారు. గౌరవ అతిథులుఆ పీజేటీయూ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, ఆర్ఎస్‌కేవీవీ మాజీ ఉపకులపతి డాక్టర్ ఎస్.కె.రావులు పాల్గొన్నారు. సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఎం.సుందరం స్వాగత ప్రసంగం చేస్తూసంస్థ 11 సంవత్సరాల ప్రయాణంలో సాధించిన పరిశోధనా విజయాలు, అభివృద్ధి చేసిన వరి రకాలు, రైతులకు అందిస్తున్న సాంకేతిక సేవలను సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన డాక్టర్ ఎస్.వి.ఎస్.శాస్త్రీ స్మారక ఉపన్యాసాన్ని పీజేటీయూ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య వరి విప్లవం లోటు దశ నుంచి మిగులు దశకు మార్పు ప్రయాణం అనే అంశంపై అందించారు. దేశంలో వరి ఉత్పత్తి లోటుస్థితి నుంచి ముగులు స్థితికి చేరుకోవడంలో పరిశోధన, విధానాలు, రైతుల పాత్ర కీలకమని ఆయన తన ఉపన్యాసంలో విశ్లేషణాత్మకంగా వివరించారు. అనంతరం సంస్థలో విశిష్ట సేవలందరించిన శాస్త్రవేత్తలు, సిబ్బందికి అవార్డులు ప్రధానం చేశారు. అలాగే పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమం చివరలో అతిథులను సత్కరం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో డాక్టర్ ఎం.బి.బి.ప్రసాద్‌బాబు, డాక్టర్ ఆర్.మహేందర్‌కుమార్, శితాంశుకుమార్‌లు ముఖ పాత్ర పోషించారన్నారు. ఈ వేడుకల్లో సంస్థ శాస్త్రవేత్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమించిన ప్రియుడుతో కలిసి భర్తను అంత మార్చిన భార్య

- అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ట్రాక్టర్ తో ఢీకొట్టి హతమార్చిన ప్రియుడు
- వికారాబాద్ జిల్లా చౌడపూరు మండలం కేంద్రంలో ఘటన
- కేసు వివరాలను వెల్లడించిన పరికి డిఎస్పి శ్రీనివాస్ సిఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై వి రమేష్ కుమార్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని ప్రేమించిన ప్రియుడుతో చేతులు కలిపి పథకం ప్రకారం ట్రాక్టర్ తో ఢీ కొట్టి భర్తను చంపించిన భార్య కర్రె కవిత ప్రియుడు దాసరి రామకృష్ణ కటకటాల పాలయ్యారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో శనివారం ఉదయం జరిగింది. పరిగి డిఎస్పి శ్రీనివాస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కుల్కచర్ల ఎస్సై రమేష్ ఆదివారం ప్రెస్ మీట్ కార్యక్రమంలో కేసు వరాలను వెల్లడించారు. 13-12- 2025 శనివారం ఫిర్యాదు రాలైన కర్రె కవిత తన భర్త కర్రే రత్నయ్య(42) యాక్సిడెంట్ అయ్యి చనిపోయాడని కుల్కచర్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. అయితే మృతుడు రత్నయ్య యొక్క మరణం పై తన తమ్ముడు అయిన దేవయ్య తన అన్న మరణం పై మృతుడి భార్య కర్రే కవిత చౌడపూర్ గ్రామస్తుడైన దాసరి రామకృష్ణ పై అనుమానం వ్యక్తం చేశారు. కర్రె రత్నయ్యను ట్రాక్టర్ తో ఢీ కొట్టి చంపిన దాసరి రామకృష్ణను భార్య కర్రే కవితను పోలీసులు పట్టుకొని తమదైన శైలిలో విచారించగా తామే రత్నయ్య మృతికి కారణమని ఒప్పుకోవడం జరిగింది. గత నాలుగు సంవత్సరాల నుండి మృతుడి భార్య కర్రే కవితకు చౌడపూర్ గ్రామస్తుడైన దాసరి రామకృష్ణల మధ్య అక్రమ సంబంధం కొనసాగుతున్నది. ఇట్టి అక్రమ సంబంధం విషయం మృతుడు రత్నయ్యకు తెలువక అతని భార్య అయినా కర్రే కవితను ఇది మంచి పద్ధతి కాదు పిల్లలు పెళ్లీడుకొచ్చిండ్రు ఇప్పటినుండి చెడు పద్ధతి మానుకొవాలని పలుమార్లు హెచ్చరిక చేశారు. ఇట్టి విషయం కర్రే కవిత తన ప్రియుడైన దాసరి రామకృష్ణ కు తెలుపగా దాసరి రామకృష్ణ మన ఇద్దరి మధ్యన మీ భర్త అడ్డు వస్తున్నాడని అతని చంపేస్తే మనం సంతోషంగా మన అక్రమ సంబంధానికి కొనసాగించవచ్చని చెప్పగా ఈ విషయానికి మృతుడు రత్న యొక్క భార్య కర్రె కవిత సరే అని ఒప్పుకున్నాదని పోలీసులు తెలిపారు. వారిద్దరూ పథకం ప్రకారం దాసరి రామకృష్ణ ముందుగానే మృతుడిని చంపుటకు ఇప్పాయపల్లి గ్రామానికి చెందిన తన బామరిది దగ్గర ఉన్న ట్రాక్టర్ ని తీసుకొని వచ్చి గ్రామంలో పెట్టుకోవడం జరిగింది. మృతుడు రత్నయ్య ప్రతిరోజు తన పొలంలోకి వెళ్లి పాలు పిండుకొని వస్తాడు అది తెలిసిన దాసరి రామకృష్ణ గమనించి సరైన సమయం అనుకొని వేచి చూస్తుండగా




శనివారం ఉదయం అందాజా 05.45 గంటలకు మృతుడు కర్రె రత్నయ్య తన పొలంలోనికి పాలు పిండుకుని వస్తుండగా నేరస్తుడు అయిన దాసరి రామకృష్ణ రత్నయ్య చేనుకు వెళ్తున్నది గమనించి తన తెచ్చుకున్న ట్రాక్టర్ను నడుపుతూ మృతుడి వెలుతున్న దారిలో మార్గమధ్యలో చౌడుపూర్ గ్రామ శివారులో పీర్ల మర్రి దగ్గర నేరస్థుడు దాసరి రామకృష్ణ టాక్టర్ తో మృతుడిని ఢీకొట్టగా మృతుడు రత్నయ్యకు రక్త గాయాలై అక్కడికక్కడే చనిపోయాడు. దాసరి రామకృష్ణ ట్రాక్టర్ను తీసుకొని వెళ్లి తిరిగి తన బామ్మర్దికి అప్పగించాడు. అది గమనించిన కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్ ఇప్పాయిపల్లి లో ఉన్న ఏ-1 దాసరి రామకృష్ణ బామ్మర్ది నుండి ట్రాక్టర్ను ఆదివారం స్వాధీన పరచుకోవడం జరిగింది. 14-12-2025 నేరస్తులైన ఏ-1 రామకృష్ణను అలాగే ఏ-2 కర్రె కవితను ఆదివారము అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగింది. క్రైమ్ నెంబర్ 192/2025 యు/సెక్షన్ 103 (1),61(2)ఆర్/డబ్బులు 3(5) బిఎన్ఎస్ ఆఫ్ పోలీస్ స్టేషన్ కుల్కచర్ల వారు కేసులను నమోదు చేసి నిందితుడు దాసరి రామకృష్ణ తండ్రి రామయ్య (40) నిందితురాలు కర్రె కవిత భర్త రత్నయ్య (32) లను అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందని పోలీసులు తెలిపారు. అలాగే మృతుడు రత్నయ్యను చంపడానికి వాడిన ట్రాక్టర్ను సీజ్ చేశారు. కేసు ఇంకా పూర్తి విచారణ చేస్తామని పోలీసులు తెలిపారు.

# పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

- ఇప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎర్రం పోటి మల్లేష్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సహకారంతో ఇప్పాయిపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ఇప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎర్రం పోటీ మల్లేష్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇప్పాయిపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొలుసని బాల్ రెడ్డి కురంపల్లి నర్సింలు కాంగ్రెస్ పార్టీ ఇప్పాయిపల్లి గ్రామ అధ్యక్షులు వడ్డే వెంకటయ్య కార్యకర్తలతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామంలో సిసి రోడ్లు, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వృద్ధులకు వికలాంగులకు




వితంతువులకు పింఛన్లు మంజూరు చేయిస్తానని వారు హామీ ఇచ్చారు. గ్రామంలో మంచినీటి సమస్య సిసి రోడ్ల సమస్యలను గ్రామస్తుల సహకారంతో పరిష్కరిస్తానని వారు ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్నచేటి ఆనందు, బర్ల చిన్న నరసింహులు, పసుల మధు పటల మల్లయ్య, మాజీ వార్డ్ మెంబర్ మూడవత్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.




## కాలనీ సమస్యల పరిష్కారం కై నిత్య కృషివలుడు వెంకటేష్- రాపర్తి సురేష్ గౌడ్

- సురపల్లి వెంకటేష్ గెలుపుకు కృషి చేస్తాం- ఢిల్లీ వెంకట్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 14(క్రైమ్ మిర్రర్):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ 4.వ వార్డు మెంబర్ గా సురపల్లి వెంకటేష్ ను గెలిపించుకుంటామని అన్నారు రాపర్తి సురేష్ గౌడ్, ఢిల్లీ వెంకట్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలో ఉన్న లేకున్నా కాలనీ సమస్యల పరిష్కారం కై అనుక్షణం తపించే మనస్తత్వమని తెలిపారు. 4 వ వార్డు ఓటర్లు సేవకుడిగా పనిచేసే సూరపల్లి వెంకటేష్ ను గెలిపించాలని తెలిపారు.

## అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న బీజేపీ నాయకులు శ్రీధర్



గండిపేట్, (క్రైంమిర్రర్) : అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని బిజెపి పార్టీ గోషామహల్ గోల్కొండ జిల్లా ఇంచార్జ్ శ్రీధర్ అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ హరియర క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మెకానిక్ రమేష్ స్వామి 18వ పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలాదిమంది భక్తులు విచ్చేసి తీర్థప్రసాదాలు తీసుకొని స్వామివారి మహా పడిపూజను తిలకించారు. ఎల్ విబి ప్రసాద్ గురు స్వామి, జి బాలరాజ్ ముదిరాజ్ గురుస్వామిల ఆశీస్సులతో ఈ పూజా కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ రమేష్ స్వామికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం రాంబాబు స్వామి, వై హరగోపాల్, శ్రీధర్, డి యాదగిరి, కే రమేష్, సహదేవ్, కె శశీ, కె ధనరాజ్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## పోలింగ్ సరళి ఓట్ల లెక్కింపును పరిశీలించిన డీసీపీ



పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 15 న్యూస్: పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ నుంచి పోలింగ్ సరళి, ఓట్ల లెక్కింపును పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ సీసీ కెమెరాలను స్థానిక ఠాణాకు అనుసంధానం చేశారు. ఎన్నికల సరళిని పర్యవేక్షిస్తున్న డీసీపీ రాంరెడ్డి ఠాణా నుంచే పోలింగ్ కేంద్రాల పరిస్థితిని సమీక్షించారు. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు. మండలంలోని సమస్యాత్మక కేంద్రాల్లో ముందస్తుగా భద్రతా బలగాలను మోహరించారు. గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలను తీయవద్దని పేర్కొన్నారు.

# ప్రజలతో మమేకమై ఓటర్లకు సహాయం పోలింగ్ కేంద్రాలలో పోలీసుల మానవీయత ప్రశంసనీయం

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 15 న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలీసుల మానవీయత ప్రశంసనీయంగా నిలిచింది. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధులు, మహిళలు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు పోలీసులు సహాయం అందించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతతో పాటు ఓటర్లకు అవసరమైన మార్గనిర్దేశం, భరోసా కల్పిస్తూ చేయూతనందించి వారు సురక్షితంగా ఓటు వినియోగించకునేందుకు పూర్తి సహకారం అందించారు. పోలీసులు ప్రజలతో మమేకమయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో పోలింగ్ కొనసాగేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును



వినియోగించుకోవాలనే లక్ష్యంతో పోలీసులు నిరంతరం విధులు నిర్వర్తిస్తూ మానవత్వం ప్రదర్శించారు.

# ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో ఎన్నికలు

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రామగుండం సీపీ**

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్.డిసెంబర్ 15 న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్, వేమనపల్లి మండలం లో జరుగుతున్న గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి గ్రామపంచాయతీలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ తాళ్ళగురిజాల, నెన్నెల, గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరు పై పోలీసు కమిషనర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మరియు ఫలితాల వెల్లడి పూర్తయ్యే వరకు పూర్తి అప్రమత్తతతో ఉండాలని కమిషనర్ అధికారులకు పలు సూచన సలహాలు అందజేశారు.



కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉందని, ప్రజలు శాంతియుతంగా సహకరించాలని, గెలుపు, ఓటముల విషయంలో ఎవరూ ఉద్రిక్తతలకు లోనుకాకుండా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు భద్రతా చర్యలు కొనసాగుతాయని సీపీ తెలిపారు. సిపి గారి వెంట మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్ నేన్నెల ఎస్ ఐ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# వృద్ధ ఓటరుతో మాట్లాడిన ఏసీపీ కృష్ణ.... పోలింగ్ కేంద్రం వద్ద మానవీయ దృశ్యం

**పెద్దపెద్ద జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 15 న్యూస్:** ధర్మారం మండలం ఖిలా వనపర్తి పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి వచ్చిన వృద్ధురాలితో పెద్దపల్లి ఏసీపీ కృష్ణ వృద్ధురాలుని ఆప్యాయంగా పలకరించి ఓటు వేసావా, పోలింగ్ కేంద్రలోకి వెళ్ళడానికి పోలీస్ వారు సహాయం చేశారా, ఆరోగ్య పరిస్థితి బాగుందా అని మానవత్వంతో అడిగి తెలుసుకొన్నారు. పోలీసులు ఎప్పుడూ ప్రజలకు సహాయంగా ఉంటారని, ప్రజలందరూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏసీపీ కృష్ణ సూచించారు.



# మిత్ర పక్షాల అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి గెలుపు ఖాయం: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 14(క్రైమ్ మిర్రర్) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే వారికే సర్పంచ్ గా అవకాశం కల్పించాలని సి పి ఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం గ్రామం లో ని 12 వ వార్డులో ప్రచారం నిర్వహించి మిత్రపక్షల అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి ని గెలిపించాలని కోరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసేవారిని గుర్తించి ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బి కే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ బద్దుల మురళీ కృష్ణ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దుల మురళీ ధర్ యాదవ్, ఉప్పల శ్రీనివాస్, మారగోని శంకర్ గౌడ్ మహిళలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.



# ఉప్పల విజయలక్ష్మి గెలుపుకై స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఎన్నికల ప్రచారం

**గ్రామాన్ని అభివృద్ధి చేసే వారికే సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలి**

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే వారికే సర్పంచ్ గా అవకాశం కల్పించాలని 4 వ వార్డులో ప్రచారం నిర్వహించారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, సర్పంచ్ అభ్యర్థిగా ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి ని గెలిపించాలని 4 వ వార్డు మెంబర్ సూరపల్లి వెంకటేష్ గెలిపించాలని ప్రజలకు తెలిపారు

# గదిలోకి వెళ్లి లాక్ వేసుకున్న ఘటనలో బాలుడిని కాపాడిన ఫైర్ సిబ్బంది



**గండిపేట్, (క్రైంమిర్రర్) :** పొరపాటున ఓ బాలుడు ఇంట్లోకి వెళ్లి డోర్ లాక్ చేసుకున్న ఘటనలో లంగర్ హౌజ్ ఫైర్ సిబ్బంది చిన్నారిని కాపాడారు. ఈ సంఘటన రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ లో చోటుచేసుకుంది. సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 153 వద్ద నివాసముండే సంవత్సరంన్నర బాలుడు పొరపాటున గదిలోకి వెళ్లి డోర్ లాక్ చేసుకున్నాడు. కాగా కుటుంబ సభ్యులు గుర్తించి లంగర్ హౌజ్ ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది చిన్నారిని రెస్క్యూ చేసి కాపాడారు. ఈ రెస్క్యూలో లీడింగ్ ఫైర్ ఫైటర్ ఎండీ తాహేర్ అలీ ఖాన్, బీ.సంతోష్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, కే.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.